నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12

# నిర్మల్ కలెక్టర్‌గా ఆశిష్ సంగ్వాన్

## ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో వరుణ్ రెడ్డి బదిలీ

**అసెంబ్లీ ఎన్నికల** నేపథ్యంలో ఈసీ ఆదేశాల మేరకు నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డిని మూడు రోజుల క్రితమే బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇక ఆయన స్థానంలో ఆశిష్ సంగ్వాన్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూపరిపాలనా విభాగంలో ప్రత్యేకాధికారిగా పని చేస్తున్న 2016 బ్యాచ్‌కు చెందిన ఆశిష్ సంగ్వాన్‌ను నిర్మల్ కలెక్టర్‌గా నియమించారు. వెంటనే విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

-నిర్మల్ టౌన్, అక్టోబర్ 13



ఆశిష్ సంగ్వాన్

# పూల పండుగకు వేళాయే..

..2లో

## నేటి నుంచి ఊరూరా బతుకమ్మ వేడుకలు

- ఎంగిలిపూలతో మొదలు
- తొమ్మిదిరోజుల పాటు వాకిళ్లు పూదోటలు
- సంబురాల్లో ఆడబిడ్డలు
- వాడవాడనా సందడి

**పూల పూజకు వేళయ్యింది.** ఇక నేటి ఎంగిలిపూల నుంచి సద్దుల బతుకమ్మ దాకా ప్రతి వాకిలీ ఒక పూదోట కానుంది. 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ సాగే ఆడబిడ్డల ఆటపాటలతో వాడవాడా హోరెత్తనుంది. ప్రపంచమంతా పువ్వులతో దేవుడిని కొలిస్తే, ఆ పువ్వులనే పూజించే అరుదైన సంస్కృతి తెలంగాణలో 'బతుకమ్మ'గా బతికుంది. నేటి నుంచి మొదలుకొని ఈనెల 22 వరకు చిన్నారులు, యువతులు, మహిళల ఆటాపాటలతో ప్రతి పల్లె సందడిగా మారనుంది.

- మామడ, అక్టోబర్ 13



మామడ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు (ఫైల్)



మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి ఇంట్లో విలేకరులతో మాట్లాడుతున్న విప్ సుమన్, ఎమ్మెల్యే దివాకర్ రావు, ఎమ్మెల్సీ విఠల్

# గుండారాజ్యం వద్దు బీఆర్ఎస్ పాలనే ముద్దు

## మంచిర్యాల మరింత ప్రగతి సాధించాలంటే మరోసారి గులాబీ జెండా ఎగరాలే

- దివాకరన్న గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం
- పార్టీకోసం కష్టపడ్డ వారి భవిష్యత్‌కు మాది భరోసా
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, విప్ బాల్క సుమన్
- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డితో సమావేశం
- పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, ఎమ్మెల్సీ దండే విఠల్
- ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చ

.. మధ్యపేజీలో

**"మంచిర్యాల నియోజకవర్గంలో** గుండా రాజ్యం వద్దే వద్దు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే అన్యాయం, అక్రమం తప్ప మరొకటి ఉండదు. కర్ఫ్యూలు.. గొడవలు లేని ప్రశాంతవాతావరణం కావాలంటే బీఆర్ఎస్ పాలనే ముద్దు. గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధిని ఇక్కడ మేము చేసి చూపించాం. ఈ యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే మరోసారి గులాబీ జెండానే ఎగరాలి. బంగారంలాంటి దివాకరన్న గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తాం. పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలి. మీ భవిష్యత్తుకు మాది భరోసా." అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి నివాసానికి ఎమ్మెల్యే దివాకర్‌రావు, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి వెళ్లారు. ఎన్నికలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 15న సీఎం కేసీఆర్ బీ-ఫామ్‌లు ఇస్తారని, ఆపై ప్రచారం ఉధృతం చేసేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించుకున్నామని వారు తెలిపారు.

- మంచిర్యాల, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# ఎన్నికల నిఘా..

## ఎలక్షన్ ప్రశాంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం చర్యలు

- జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టుల ఏర్పాట్లు
- నిత్యం పర్యటనలు.. తనిఖీలు..
- ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేసేందుకు ఎస్పీ, కలెక్టర్ సమీక్షలు



బోథ్ : ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద సూచనలిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

.. మధ్యపేజీలో

**ఎన్నికల నేపథ్యంలో** జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసుశాఖ నిఘా వ్యవస్థను పటిష్టం చేసింది. మద్యం, డబ్బు అక్రమంగా రవాణా కాకుండా ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి.. వచ్చీపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నది. నిత్యం పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూనే సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ సలహాలు.. సూచనలు ఇస్తుండగా, సిబ్బంది ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నది.

- ఆదిలాబాద్, అక్టోబర్ 13 ( నమస్తే తెలంగాణ)

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- సీఎం కేసీఆర్‌తోనే ప్రగతిబాటన పల్లెలు
- మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దాం
- ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి జాన్సన్ నాయక్
- ఇంద్రవెల్లి మండలంలో ప్రచారం

.. మధ్యపేజీలో



ఇంద్రవెల్లి : దస్నాపూర్‌లో విజయం మాదే అని చూపుతున్న మహిళలు